

తిరుపతికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# సొంతగూటికి గంగారం ఉప సర్పంచ్

- 24 గంటలు గడవకముందే బీఆర్‌ఎస్‌లో చేరిన తిరుపతి
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్19: కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం ఉప సర్పంచ్ మేడి తిరుపతి 24 గంటలు గడవకముందే సొంత గూటికి చేరుకున్నారు. బుధవారం ఉదయం కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఆయన, రాత్రి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తిరుపతికి ఎమ్మెల్యే గులాబీ కండువాకప్పి ఆహ్వానించారు. ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ముస్కె శ్రీకాంత్, గొడుగు సతీశ్, కిరణ్, హరీశ్, కాటయ్య, గొడుగు సంపత్, పైడిపెల్లి సతీశ్, ధర్మల సంపత్, పెంట మల్లేశ్, రాజ్‌కుమార్, ఆకారం శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, ముస్కు సతీశ్, మంద రాజిరెడ్డి సైతం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీశ్, విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్ , ఆవుల తిరుపతి, శ్రీనివాస్, ముస్కు అశోక్, దామ రవి, చంద్రయ్య, తిరుపతి, కూస సతీశ్, కూస శ్రీకాంత్, వెంకట సాయి, ఆడెపు రాజు, సుదాటి కరుణాకర్‌రావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వాసికి అరుదైన గుర్తింపు

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 19: హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేటకు చెందిన బీర్ఎస్ నాయకుడు చొల్లేటి సాయికృష్ణారెడ్డికి పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన అవకాశం లభించింది. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా సిటిజన్ ఇండియా జాతీయ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, మొత్తం 20 మందిని ఎంపిక చేయగా, ఇందులో బీఆర్ఎస్ నాయకుడు చొల్లేటి సాయికృష్ణారెడ్డి చోటు దక్కించుకున్నారు. సాయికృష్ణారెడ్డి వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీ పార్లమెంట్ బిల్డింగ్‌లో జరుగబోయే జాతీయ స్థాయి యూత్ పార్లమెంట్‌లో పాల్గొని ప్రసంగించనున్నారు.



సాయికృష్ణారెడ్డి (మధ్యలోని వ్యక్తి)

బీటెక్ వరకు చదివిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో మొదట కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత బీఆర్‌ఎస్‌లో చేరి కీలకంగా పని చేస్తున్నారు.

# అభివృద్ధిని చూసే చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన నేతకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

- రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట : అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకే ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో వెల్లువలా చేరుతున్నారని చెప్పారు. గురువారం ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లిలో ఆయన పర్యటించగా, గ్రామస్తులు పూల మాలతో సత్కరించి, భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. దీంతో సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వారినుద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి, తనను మరోసారి అధిక మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని తెలిపారు. గ్రామంలో పదేళ్లుగా పలు అభివద్ధి పనులు చేశామని, ఇంకా ఏది కావాలన్నా చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, సర్పంచ్ చింతలపెల్లి శ్రీలత, మల్లారెడ్డి, ఎంపీటీసీలు ఒగ్గ నర్సయ్య, సావనపెల్లి వనజ, గొట్టెపర్తి పరశురాం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ గులాబీ జెండానే ఎగరాలి

- కార్యకర్తలు కేసీఆర్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, అక్టోబర్ 19: కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసి రామగుండంపై గులాబీ జెండాను ఎగురవేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికతో ప్రతిపక్షాల దిమ్మ తిరిగిపోయిందని చెప్పారు. పదేళ్లలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు విడమరిచి చెప్పాలని సూచించారు. అరవైఏండ్లు అధికారం ఇస్తే అభివృద్ధి చేయని వారు ఇప్పుడు ఎన్నికలు రాగానే అది చేస్తాం ఇది చేస్తామంటూ ప్రజల వద్దకు వస్తున్నారనీ, అలాంటి నాయకులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వారు చెప్పే అబద్ధాలను తిప్పికొట్టాలని కోరారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కొనసాగుతాయని, లేదంటే మళ్లీ వెనక్కి పోయే పరిస్థితి వస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు తేడా గమనించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి రూ. 300 కోట్లు ఇచ్చారని, నిన్నటికి నిన్న స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సీఎంతో మాట్లాడి రూ.100 కోట్లు తెచ్చారని గుర్తు చేశారు. సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్, మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, నాయకులు పీటీ స్వామి, కౌశికహరి, రాంమ్మూర్తి, మూల విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌కు బహుమతిగా ఇద్దాం..

రామగుండం గడ్డపై మళ్లీ గులాబీ జెండానే ఎగరాలి.. ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి. మంత్రి కేటీఆర్ చొరవ తో అభివృద్ధి పనులకు నిధులు వచ్చా యి. ఇటీవల ఇక్కడకు వచ్చిన రామన్న రామగుండాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించిను. రాదనుకున్న మెడికల్ కాలేజీ, రిజిస్ట్రార్ కార్యాలయం, నూతన కోర్టు భవనాలను తీసుకవచ్చాను, అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేయించిన. మరోసారి నన్ను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా.

**- రామగుండం ఎమ్మెల్యే చందర్**



వేదికపై మాట్లాడుతున్న రామగుండం బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

### కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి

అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌ను మూడోసారి హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది. పదేళ్లలోనే కనీవిని ఎరుగని రీతిలో తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే. ఈ ప్రగతి కొనసాగాలంటే ప్రజలు కారు గుర్తుకు ఓటేయాలి. రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది. ప్రజలు ప్రతిపక్షాల మోసపూరిత మాటలు నమ్మవద్దు. అభివృద్ధిని చూసి పనిచేసే నాయకులను ఆదరించాలి.

**-పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని**





చండీయాగంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ఎమ్మెల్యే కోరుకంటి

## జయదుర్గాదేవీ సన్నిధిలో మహా చండీయాగం

కోల్‌సిటీ, అక్టోబర్ 19: గోదావరిఖని జవహర్‌నగర్ జయదుర్గాదేవీ ఆలయంలో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం మహాచండీయాగం నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. అమ్మవారికి హోమం, పూజ, పారాయణం చేశారు. రామగుండం నియోజకవర్గ ప్రజలపై జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కాగా, పలు జంటలు హోమంలో పాల్గొన్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జగన్మాతను దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు.

# మల్కపేట బిడ్డ చల్మెడను గెలిపించండి

- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

కోనరావుపేట, అక్టోబర్ 19: వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి మల్కపేటకు చెందిన చల్మెడ లక్ష్మీనరసింహారావును ఒక్కసారి ఆశీర్వదించాలని, అఖండ మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మవద్దని, ఏమాత్రం పొరపాటు చేసినా అధోగతి పాలుకాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో ప్రజలు అరిగోస పడ్డారని, కరెంట్ రాక, తాగు, సాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, నేడు సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, తాగు, సాగునీరు ఇస్తున్నారని చెప్పా రు. గురువారం కోనరావుపేట మండలం సు ద్దాల, పల్లిమక్త, కనగర్తి, ధర్మారం, మర్తనపేట, నాగారం, రాజన్నగొల్లపల్లి గ్రామాల్లో చల్మెడతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థించారు. ఆయాచోట్ల మాట్లాడుతూ, రాష్ట్రం రాక ముందు రాత్రిపూట కరెంట్‌కు అనేక మంది రైతులు బలయ్యారని, కరెంట్‌షాక్‌లు, విషపురుగుల కాటుకు కన్నుమూసిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. తాగునీటి కోసం బోరింగ్‌ల వద్ద మహిళలు బిందెలతో బారులుతీరి గుక్కెడు నీటి కోసం కుస్తీలు పట్టే దుస్థితి ఉండేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక, ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టి రైతులు అవస్థలు పడ్డారని తెలిపారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు దూరం చేసేందుకే సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. అందులో భాగంగానే 24 గంటల ఫ్రీ కరెంట్, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, రైతు బంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాం టి అద్భుత పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి ఓటేయాలని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లో వినోద్, చల్మెడకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్కెఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ గోగు ప్రతాపరెడ్డి, సర్పంచులు దేవలక్ష్మి, అనిల్, భారతి, లావణ్య, అరుణ, వంశీకృష్ణరావు, వసంత, ఎంపీటీసీ కాశవేణి మమత, యూత్ నేత ముష్కం జీవన్ గౌడ్, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి పాల్గొన్నారు.